వివాహములకు
ప్యూర్ సిల్క్ & బనారస్ చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
వత్తర్‌గట్టి, హైద్రాబాద్
SABA

THE LARGEST CIRCULATION ... FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102017 సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 93

అమ్మకానికి
హైకోర్టు సమీపంలో గాంధీబజారు ప్లే గ్రౌండువద్ద ప్రధాన రోడ్డుపై 21-6-181 నెంబరుగల పెద్ద ఇల్లు వైశాల్యము 249 చదరపు గజములు కలదు. అమ్మకానికి సిద్ధముగా ఉన్నది. కొనువారు వెంటనే ఆక్రమించుకొనవచ్చును. వ్యాపారస్థులకు స్వర్ణావకాశం. కొనదలచినవారు సంప్రదించవచ్చును.
ఫోన్ నెం. 48246.

సంపుటి: 19 సంచిక: 116 హైదరాబాదు శనివారం 7-5-1966 4 పేజీలు 7 పైసలు

ధరల పెరుగుదల నిరోధ ఆవశ్యకత

ఉత్పత్తి పెరుగుదలే పరిష్కార మార్గమని ఆర్థిక మంత్రి అభిప్రాయం

ఇండొనీషియా - మలేషియాల వివాదం

పరిష్కరించుకోదలిచినటు సుహార్తో ప్రకటన

జకార్తా, మే 6

మలేషియాతోగల వివాదాన్ని ఇండొనీషియా పరిష్కరించుకోదలచినదని సర్వపైపై వ్యాఖ్యతులు లెప్టినెంటు జనరల్ సుహార్తో పార్లమెంటులో ప్రకటించాడు.

దేశీయ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవలసిన తరుణములో ఇండొనీషియా మలేషియాతోడి వివాదాలకు అనవసరంగా ప్రాధాన్యమిచ్చినదని అన్నారు

దేశీయ సమస్యలను పరిష్కరించకపోవడంవలనే కమ్యూనిస్టులకుట పన్నే అవకాశం కలిగిందన్నారు.

ఇప్పుడు దౌత్యరంగంమీద దృష్టి కేంద్రీకరించవలసి ఉన్నదనీ, కొత్త మిత్రులను చేరదీసుకోవాలనీ సుహార్తో అన్నారు.

న్యూఢిల్లీ, మే 6

రోజురోజుకూ జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతుండటం పట్ల ఆర్థిక మంత్రాంగపు పార్లమెంటు సభ్యులు సలహా కమిటీ సమావేశములో సభ్యులు ఆందోళనను వ్యక్తంచేశారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి ధరల పెరుగుదల సమస్యను శాస్త్రీయంగా పరిశీలించాలని వ్యవసాయ మంత్రాంగం ఇట్టి పరిశీలనను అరుపుతున్నదన్నారు. ఇట్టి పరిశీలన ఫలితాలు సమస్యా పరిష్కారానికి ఉపకరిస్తాయన్నారు.

ధరల పెరుగుదలసమస్యకు శాశ్వత పరిష్కారం ఉత్పత్తిని వ్యవసాయ రంగంలోను, పారిశ్రామికరంగంలోను పెంచడమేనని ఆర్థికమంత్రి అన్నారు. ధరలకు స్థిరముగా ఉంచేలా ప్రభుత్వ బడ్జెటు మరియు ఆర్థిక విధానాలు ఉండాల్సిన అవశ్యకత కలదన్నారు వీరు ధరలపెరుగుదల నిరోధానికి పార్లమెంటు సభ్యులను తగు సూచనలను చేయమని కోరారు.

నేపా కాగితం మిల్లులో సమ్మె కొనసాగింపు

ఖండవా, మే 6

నేపానగర్ లోని నేపా కాగితం మిల్లులో గత 7 రోజుల నుండి జరుగుతున్న సమ్మె నేటికి కూడా కొనసాగుతున్నది జాగరూకతా చర్యల కోసం సాయుధ పోలీసులు హోంగార్డు యూనిట్లు గస్తీ తిరుగుతున్నారు.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద వున్న నేపామిల్లులో ఉద్యోగులు అధిక జీతభత్యాల కోసం ఆందోళన జరుపుతున్నారు. గత శనివారం నాటినుండి దాదాపు 18 వందలమంది కార్మికులు గైర్‌హాజరుగా వున్నారు.

ప్రస్తుతము సమ్మె ప్రశాంతంగానే కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది.

బాలికీకజీ బారీ అధ్వర్యాన వికలాంగులకు పాఠశాల

హైదరాబాద్, మే 6

రాష్ట్రబాలికజీ బారీ ఆధ్వర్యాన వికలాంగులకు, మానసికంగా అసమర్థులైనవారికి ఒక ప్రత్యేక పాఠశాలను నెలకొల్పే పథకాన్ని రాష్ట్రప్రభుత్వం లాంఛనముగా ఆమోదించిందని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ బాలికజీ బారీకార్యవర్గం హైదరాబాద్‌లో వికలాంగులైన బాలురకు ఒక ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలను నెలకొల్పాలని నిర్ణయించింది.

వికలాంగులైన పిల్లల వివరాలను తెలుసుకోడానికి ఈ సంస్థ కార్యదర్శి పని ప్రారంభించారు. ఈ విషయంలో వివరాలు తెలుసుకోగోరువారు 8-6-869 ఎ/18, హిమాయత్‌నగర్, హైదరాబాదు-29 బాలికజీ బారీ కార్యాలయానికి వ్రాయవచ్చును.

యాదగిరిగుట్టకు
శృంగేరీ జగద్గురువుల ఆగమనం

యాదగిరిగుట్ట, మే 5

శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్యులు (శృంగేరి పీఠము) 9వ తేదీ సాయంత్రము శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము యాదగిరిగుట్టకు విచ్చేసి 10వ తేదీ సాయంత్ర వరకు ఉండగలరు.

మానసిక చింతనలో ప్రశాంతుడైన నెహ్రూ చివరి రోజులు

చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ వివరణ

న్యూఢిల్లీ, మే 6

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చివరిరోజుల్లో తరచు వారాని కి మూడువాల్గుసార్లు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కలసి తాత్విక సిద్ధాంతాలు, మత విషయాలను గురించి ఎక్కువగా చర్చించేవారట. ఆ సమావేశాలలో తాను ప్రధానిగా రాష్ట్రపతితో రాజకీయాలేమీ ప్రస్తావించేవారు కాదట

పార్లమెంటు సెంట్రల్‌లో నిన్న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ స్వర్గీయ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఈ విషయాలు చెప్పుకొచ్చారు.

చివరిరోజుల్లో నెహ్రూ చాలా ప్రశాంతముగా మారారనీ ఆయనలోని ఉద్విగ్న ధోరణి చాలా తగ్గిందనీ అనుకూలా దేవికతక్కువ చేయవలసినది అపారంగాఉన్నందున శాంతిలుఆయన యోచనాసాగరంలో మునిగిఉన్నట్లు కనపడే దేశారనీ డా॥ రాధాకృష్ణ వివరించారు.

అప్పటికి ఆయన ముఖముపై చిరునవ్వు, ఉత్సాహంలోగేదాదు కష్టాలకు భయపడి పరారీకావడము పరిణామన్న ధోరణిలోనే ఆయన ఉండేవారని రాష్ట్రపతి అన్నారు

చరిత్రాత్మకమైన పార్లమెంటు భవనము సెంట్రల్ హాలులోగల 12 ప్యానెల్స్‌లోను అతరు ప్యానెల్‌లో నిన్న నెహ్రూచిత్రపటము అలంకరించబడింది. పండిత మదనమోహన మాలవ్యా, డా॥ రాజేంద్రప్రసాద్ చిత్రపటాల మధ్యగా పండిత మోతీలాల్ నెహ్రూ చిత్రపటాలు ఎదురుగా నెహ్రూ పటం ఏర్పాటైంది. నెహ్రూ వాయకత్వాన రాజ్యాంగ రచన జరిగిన సెంట్రల్ హాలులో ఇప్పుడు దాదాభాయి నౌరోజీ తిలక్, లజపతిరాయ్, సర్దార్ పటేల్, చిత్తరంజన్ దాస్, రవీంద్రనాథ టాగోర్, సరోజినీ నాయుడు, ఆజాద్ మున్నగు జాతీయనాయకులందరి చిత్రపటాలూ అలంకృతమై ఉన్నాయి.

ప్రచ్ఛన్నయుద్ధాన్ని తప్పించడానికి అలీనవిధానాన్ని నెహ్రూ ఎన్నుకొన్నారనీ తటస్థవిధానంవల్ల కానిపిస్టు కమ్యూనిస్టుయేతర దేశాలు తమ తమ దైత్యరులను పరస్పరం శోధించుకోడానికి అవకాశము ఏర్పడిందనీ ఉత్పత్తి 16 శాతం మొక్కువ ఉంది. అణ్యస్త్ర ప్రయోగ నిరోధ ఒప్పందము సామ్యాన్యఫలితాంశంకాదనీ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ తన ప్రసంగములో తెలిపారు.

నెహ్రూపట్ల పార్లమెంటు సభ్యుల గౌరవప్రేమలకు చిహ్నంగా ఆయన చిత్రపటం ఆలంకృతమైందని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ అన్నారు. మన యుగంలో భారత ప్రజాస్వామ్యముపై జవహర్‌లాల్ నెహ్రూ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

నెహ్రూచిత్రపటాన్ని సైంటిలు 10 వేలు విరాళాలుగా సమకూర్చారు చిత్రకారుని నిర్ణయించడానికి ఎన్నో పోటీలు జరిగాయి చివరకు స్వేతాస్లాగోరెన్ (దేవికారాణిభర్త) కానే చిత్రపటరచనకు ఉత్సుకతచూపి చిత్రపటం రచించారు.

రోరిచ్ దంపతులకు నిన్నటి సమావేశంలో పుష్పగుచ్ఛాలు రాష్ట్రపతి అందజేశారు

ఒరిస్సాలో కాంగ్రెసు తిరుగుబాటుదారులు

త్రపార్టీని ఏర్పరచినట్లు వార్త

భువనేశ్వర్, మే 6

ఒరిస్సా కాంగ్రెసు తిరుగుబాటుదారులు "ఒరిస్సా జన కాంగ్రెసు" పేర కొత్త పార్టీని ఏర్పరచినట్లు శ్రీ విచిత్రమోహన్ పట్టన్ ప్రకటించారు. వీరు నూతనపార్టీకి వాయకులు

నూతనపార్టీకి నిబంధనావళి, పాలసీ ఇత్యాదులు తయారు చేస్తున్నామని వీరన్నారు

సదరుంది శాసనసభ్యులు, ఒకపార్లమెంటు సభ్యుడు తమపార్టీలో ఉన్నారన్నారు, ఇరువురు రాష్ట్రకాంగ్రెసు మాజీమంత్రులు, ఏడుగురు మాజీ మంత్రులు కూడా తమతో ఉన్నట్లు ఆయన చెప్పారు.

....

ఇనుపఖనిజం అధికోత్పత్తి

న్యూఢిల్లీ, మే 6

ఈయేడాది ఫిబ్రవరిలో దేశంలో జరిగిన ఇనుపఖనిజం ఉత్పత్తి 2866 వేల టన్నులుఉన్నట్లు భారత గనుల బ్యూరో తెలియజేసింది జనవరి-ఫిబ్రవరినెలల్లో ఉత్పత్తి 4581 వేల టన్నులు ఉంది. కిందటేటికన్న ఈ ఉత్పత్తి 16 శాతం మొక్కువ ఉంది.

చైనా చేష్టలకు పాశ్చాత్య విధానాలపై సందేహాలే మూలం

యు. ఏ. ఆర్. అధ్యక్షుడు నాసర్ స్పష్టీకరణ

అలెగ్జాండ్రియా, మే 6

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు ప్రస్తుతము యుగోస్లావియా అధ్యక్షుడు టిటో పర్యటనకు వచ్చినందున పోలియట్ ప్రధాని అలెక్జిస్కోసిగిన్ పర్యటనకు రానున్నందున వచ్చేనెలలో చైనా ప్రధాని చౌఎన్ లై కూడా వస్తున్నట్లు "బ్లిట్జు" సంపాదకుడితో ఇంటర్వ్యూ సందర్భంగా ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ వెల్లడించాడు. అయితే చౌఎన్ లై యు.ఏ.ఆర్ నుండి ఇతర ఆఫ్రికా అరబ్ రాజ్యాలకు కూడా వెళ్ళేది లేదో నాసర్ తెలుపలేదు

ప్రస్తుత ఆఫ్రేషియా ఉద్యమపు మందగొడి వ్యవహారంలో చైనాపాత్ర ఏమిటన్న ప్రశ్నకు నాసర్ చైనా విషయంగా అతివాద ధోరణిలో ఉన్నదనే వీలు లేదన్నాడు శీఘ్రగా ఆఫ్రికాలో చైనావారి ప్రవర్తన వారి ప్రకటనలు కాను పరిశీలిస్తుంటే తనకీఅభిప్రాయం కలిగిందని నాసర్ అన్నాడు. ఈవిషయము తాను ఆఫ్రికా మనుగురించే చెబుతున్నానుగాని ఆసియా వ్యవహారాలమగురించి కాదని కూడా నాసర్ స్పష్టపరిచాడు.

ఆసియాలో చైనా విధానాలను గురించిన ప్రశ్నకుజవాబిస్తూ నాసర్ పాశ్చాత్యదేశాల ఒత్తిడులకు ప్రతిస్పందనవంటి ఒత్తిడులనే చైనాఆసియాలో తెస్తున్నట్లుఅభిప్రాయంవెల్లడించాడు- ఇండొనీషియా వ్యవహారం వేరుగా ఉంది. పాశ్చాత్యరాజ్యాలు ఇటీవలగా జరిపినపనులు చూడగా ప్రపంచాల చరిత్రను గమనించిన తరాత ఇండొనీషియా ఆసియవర్గం నుండి కైటపడి చైనావైపు మొగ్గుతున్నందుకు నిజముగా దూషించగలరా అని నాసర్ ప్రశ్నించాడు. అయినా ఆసియవర్గంలోని ఒక ప్రధానదేశం చైనాకు కట్టుబడిపోవడం వదిలిరాదు అందువల్ల ఆసియ ఉద్యమం బలహీనపడింది అని కూడా ఆయన అన్నాడు.

ఆసియాపట్లచైనా వ్యవహరిస్తున్న తీరులో వివాదాస్పద అంశాలు లేకపోలేదు. కాని అమెరికా విధానాల పట్లగల భయ సందేహాలు కారణంగా ఆసియలో చైనా వ్యవహరిస్తున్నదని నాసర్ వివరించాడు.

మరిచైనాను సహజీవన సిద్ధాంతానికి కట్టుబడిఉండేట్లు ఎలా చేయగలుగుతామని చేసిన ప్రశ్నకాయన జవాబిస్తూ ముందు చైనా అస్తిత్వం చూసుకోనీయండి అతరువాత చైనాను ప్రపంచ సంస్థలోకి తెచ్చి సమితిలోసరైనస్థానం అప్పచెట్టు హామీఇచ్చి అప్పుడు మిగతా ప్రపంచదేశాలతో శాంతియుత సహజీవనం నెరపవలసిందిగా అడిగవచ్చు అన్నారు.

ఆసియా ఆఫ్రికాల్లో ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించి నాసర్ ఇండియా-చైనా వివాదంవల్ల, చైనా-రష్యా విభేదాలవల్ల ఆఫ్రేషియా ఐక్యత బలహీనపడి ప్రతిపోటు వలన రాజ్యాలపై ఒత్తిడులు అధికమయ్యాయన్నాడు. ఇండియా-చైనా వివాదం వల్లనే కాశ్మీరుగు ఒప్పందం ఛిన్నాభిన్నమై ఆసియా-ఆఫ్రికా సంఘటన దెబ్బతిన డంతో ఆఫ్రేషియా ఉద్యమం మందగించిందని నాసర్ అభిప్రాయం వెల్లడించాడు చైనా-రష్యా విభేదాలు మునుపటివలె సలహరాజ్యాల బలాన్ని సోవియట్ రాజ్యాల బలాన్ని సమానము ఉంచడానికి జరిగే కృషికి విఘాతంకలిగించాయన్నాడు. మునుపు ఆ బలాబలాల సమానత్వం ఉండేదికాబట్టే ఆంగ్లో ఫ్రెంచి-ఇజ్రాయిల్ దురాక్రమణ 1956లో సూయజ్‌పై జరిగినప్పుడు రష్యా అల్టిమేటం ఇచ్చింది- ఇప్పుడు వీట్నాం యుద్ధం సందర్భంగా రష్యా అల్టిమేటం ఇవ్వలేకపోతున్నది అని నాసర్ ఉదాహరించాడు.

భువనేశ్వర్‌కు శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాక

భువనేశ్వర్, మే 6

కేంద్రాహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం ఒరిస్సాప్రభుత్వ విమానంలో ఈవేళ కలకత్తానుండి ఇక్కడికి చేరారు. ఒరిస్సాలో కాటక ప్రాంతాలందు ఆయన రెండు దినాలు పర్యటించాలని కార్యక్రమం నిర్ధారితమైంది. కాని ఒరిస్సాలో ని కాళహాంది జిల్లాలో కాటక ప్రదేశాలకు వెంటనే ఆయన విమానంలో పోలేకపోయారు, అక్కడంతా తీవ్ర వర్షాలవల్ల ఆయన విమానం నౌపడా విమాన స్థావరము వద్ద ఓగేపీ లేకపోయింది.

తన కార్యక్రమం సరిగా జరుగనందుకు చింతలేదనీ తాను అడుగిడిన చోట వర్షాలు లేనంటే వర్షాలు కురుస్తున్నందుకు సంతోషిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు కాఫర్ డామ్ నిర్మాణం

హైదరాబాద్, మే 6

శ్రీశైలం ప్రాజెక్టు కాఫర్ డాం నిర్మాణం మే 7వ తేదివరకు పూర్తి అవుతుంది- వి. డబ్ల్యు. డి. జనరల్ సెక్రెటరీ జి. ఎ. నరసింహారావు ఈ కాఫర్ డామ్ నిర్మాణం కొన్ని సాంకేతిక ఇబ్బందులతో కూడుకొని ఉన్నదని దీని నిర్మాణములో గల ఇబ్బందులను అధిగమించడ మవుతున్నదన్నారు.

నేత్రావతి నదిపై బ్రిడ్జి

మంగ్లూర్, మే 6

మైసూర్ రాష్ట్రానికి కేరళ ఉత్తర భాగాలలో ప్రవహించే నేత్రావతి నదిపై 2040 అడుగుల బ్రిడ్జికి కేంద్రరవాణా పౌర విమానయాన సేతుమంత్రి పూనాచా నేడు ప్రారంభోత్సవము చేశారు. ఈబ్రిడ్జి నిర్మాణానికి రూ. 1 25 కోట్లయింది- ఇది మంగ్లూర్‌కు బదుమైళ్ల దూరములో కలదు-

---

రెండు యంత్ర పరికరాల కర్మాగారాలు

న్యూఢిల్లీ, మే 6

మధ్యప్రదేశ్‌లో ఒకటి ఉత్తరప్రదేశుకో ఒకటి యంత్ర పరికరాల కర్మాగారాలు ప్రభుత్వ రంగములో 4వ పంచవర్ష ప్రణాళిక కాలములో ఏర్పరచబడుతాయని నేడు పరిశ్రమల మంత్రి లోకసభలో తెలిపారు-

ఆఫ్రికాలో ప్రతి 20 వేలమందికి ఒకే ఒక డాక్టరు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక వెల్లడి

జెనీవా, మే 6

ఆఫ్రికాఖండంలో ప్రతి 20 వేల మందికి ఒక డాక్టరు మాత్రమే ఉన్నాడని, యూరోపుదేశాలతో పోల్చినప్పుడు ఆదేశాలలో బాలావరకు వెయ్యిమందికి ఒకడాక్టరు అందుబాటులో ఉన్నాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

ఈసంస్థ డైరెక్టరు జనరల్‌గాఉన్న బెల్జియన్ దేశస్థుడు డా॥ మార్కోలినో కాండో నిన్న ఇక్కడసంస్థ 19వ సమావేశంలో నివేదిక సమర్పిస్తూ పైవిషయం తెలిపారు

అభివృద్ధిచెందిన దేశాలకు, వెనుకబడిన దేశాలకు మధ్య ఆరోగ్య సౌకర్యాలలోఉన్న అసమానతలు ఈనివేదికలోని ప్రధానాంశాలని నివేదిక వివరిస్తున్నది.

ఆరోగ్య సదుపాయాలలో ఉన్న ఈ అసమానత్వం వలన ఉద్విగ్నతలు ఆశాంతి పెరగే అవకాశాలున్నాయి వెనుకబడిన దేశాలలో శిక్షణ పొందిన వైద్య-సిబ్బందిలోటు ప్రపంచారోగ్య సంస్థకు ఒక తీరనిసమస్యగా మారిందని తెలుస్తున్నది.

నివ్వ జరిగిన ఈసమావేశానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కూడా హాజరయినారు

డా॥ కాండో తమ నివేదిక సమర్పిస్తూ ప్రపంచంలో సగటున 8 వేల మందికి ఒకడాక్టరు ఉండవలసిఉన్నప్పుడు ఆగ్నేయాసియా దేశాలలో సగటున 46000 నుండి 41 వేల మందికి ఒకడాక్టరు చొప్పున ఉంటున్నాడని చెప్పారు.

డాక్టర్లులేని భారతను తీర్చడానికి ఆయాదేశాలకు విదేశాల నుండి డాక్టర్లను పంపించడం ఒకపరిష్కారమార్గం వెనుకబడిన దేశాలశిక్షణ సౌకర్యాలను విస్తృతం చేయడం ప్రాధాన్యమైన అంశమని ఆయన సూచించారు.

అంటువ్యాధులనుఅరికట్టేపంథాన్ని డా॥ కాండో ప్రస్తావిస్తూ ఈసంస్థ మలేరియాను సక్రమంగా ప్రపంచ వ్యాప్తముగా అరికట్టలేక పోయిందని విచారము వెలిబుచ్చారు.

1950 లో మలేరియా వ్యాధివల్ల ఏటా 85లక్షలమందిచనిపోతే ఇప్పుడు ఏటా 10లక్షలమంది మాత్రమే మలేరియాకు బలి అవుతున్నారని ఆయన వివరించారు.

....

భారత హాకీజట్టుపై తూర్పు జర్మనీ తొలి విజయం

కూర్పుర్జెల్లన్, మే 6

లీప్జిగ్‌లో జరిగిన ఒక మ్యాచ్‌లో ఇక్కడ పర్యటిస్తున్న భారత హాకీ జట్టుపై తూర్పుజర్మనీ జట్టు మొదటి సారిగా విజయం సాధించింది.

స్కోరు: 2-0 లోగడ జరిగిన 18 మ్యాచ్‌లలోనూ పరిటిలో ఇండియా గెలుపొందగా రెండు డ్రా అయ్యాయి. ఇప్పటి మ్యాచ్‌లో తూర్పు జర్మనీ మొదటి నుంచీ సమర్థవంతముగా ఆడింది.

కాకినాడలో కాంగ్రెసు రాజకీయ సభలు

కాకినాడ, మే 6

మే 26 నుండి 28 వరకు జరుగనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభలకై చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి- 8వ తేదీన ఈ మహాసభలకై కాకినాడ పుర ప్రముఖుల సహకారాన్ని రాబట్టుటకు ఒకసమావేశము ఏర్పాటు చేయ బడుతున్నది- 12వ తేదీన ఆహ్వాన సంఘ సమావేశము జరుగుతుంది-

---

288బస్సుల అటుకులు సాధీనం

నిజామాబాదు, మే 6

సివిల్ సప్లయిస్ తహసిల్దార్ నరహరిరావు నిజామాబాదు జిల్లా సాబాపూర్‌లో 288బస్తాల అటుకులను పట్టుకున్నారు, ఈఅటుకుల బస్తాలు మహారాష్ట్రకు దొంగచాటుగా చెర్ర బడుతుండగా స్వాధీనం చేసుకొనడము జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘం

ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘం అధ్యక్షులుగా శ్రీ వి.వి.రావు రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ అధ్యక్షులు ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

కాశ్మీర్ ప్రభుత్వ అపీల్‌కు సుప్రీంకోర్టు అనుమతి

బక్షీ గులాంమహ్మదు వ్యవహారాల విచారణ గురించి

న్యూఢిల్లీ, మే 6

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ వ్యవహారాలను విచారించేందుకు అయ్యంగార్ కమిషన్ నియామకం ప్రకటనను చట్ట విరుద్ధమని పేర్కొంటూ కాశ్మీర్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కాశ్మీర్ ప్రభుత్వం పెట్టుకున్న అపీలును సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూట్ బెంచి నేడు అనుమతించింది

కాగా అయ్యంగార్ కమిటీకి నిరిచబడిన విచారణాంశాలు అనగా ప్రజాపాధాన్యంగలవి కాదని కాశ్మీర్ హైకోర్టుఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు నిలిపివుంచింది-తీర్పునిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ-కె సర్కార్ ప్రజాసంక్షేమానికి ప్రధాన్యత వహించగల మంత్రులు ప్రసార్తనలు ప్రజాపాధాన్యంగల అంశాలే నన్నారు-ప్రజా వ్యవహారాలు తప్పధర్మాన్ని కాపాడేవ్యవస్థ పరిపాలనా మాలను ఎదుర్కొనవలసిందే-మంత్రులోపాల్ని బహిరంగపరచడం సిగ్గుగా ప్రజాపాధాన్యంగల విషయమే అని ప్రధాన న్యాయమూర్తి శ్రీసర్కార్ పేర్కొన్నారు-

కాశ్మీర్ ప్రభుత్వ తరపున ముఖ్యమంత్రి సాదిఖ్, హోంమంత్రి శ్రీ జి. పి. భార్‌లు అపీలు చేసుకున్నారు-వీరిరువురూ రాజకీయ కారణాలు ఆధారం చేసుకొని బక్షీ గులాంమహ్మద్‌పై విచారణకు కమిషన్‌ను నియోగించారనే అభియోగానికు ఆధారం లేదని సుప్రీం కోర్టు నేడు నిర్ధారించింది-

అడుగుల ఎత్తున నీలకంఠం శిఖరం దేవప్రతిమాలాల మధ్య ఉంది-

ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ వ్యవహారాలు

విచారణకుత్వరలో కమిటీఏర్పాటు

న్యూఢిల్లీ, మే 6

ఖాదీ గ్రామపరిశ్రమల కమిషన్ నిర్వహణకుగూర్చి పరిశీలించుటకు ప్రభుత్వము త్వరలో ఉన్నతాధికార కమిటీని వేస్తుందని ఈకమిటీలోపార్లమెంటు సభ్యులు ఖాదీ కమిషన్ అధ్యక్షులు అర్థిక వేత్తలుఉంటారనివాణిజ్య మంత్రి మనుభాయిషా నేడు లోకసభలో తెలిపారు-

---

జోషిమఠ్ నుండి బదరీనాథ్‌కు రోడ్డు

రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ ప్రారంభోత్సవం

జోషిమఠం, మే 6

"బదరీవిశాల్‌కీజై" అను నినాదాల మధ్య రక్షణమంత్రి శ్రీవై-బి-చ్యవన్ బదరీనాథ్‌కు 27మైళ్ళపొడవురోడ్డుకు ప్రారంభోత్సవం జరిపారు-బదరీయాత్రికులకు సౌలభ్యంనిమిత్తం నిర్మాణమౌతున్న మార్గంలో ఇది అతరు విడత-

బదరీనాథ్‌కు దమట్టానికి 10300

కేంద్ర సహాయం లేని కారణముగా

పశుసంవర్ధక శాఖ పథకాల విరమణ

హైదరాబాదు, మే 6

నాల్గవప్రణాళిక తొలి సంవత్సరంలో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ పథకాలు చాలా కేంద్ర ప్రభుత్వ సహాయం దొరకని కారణముగా ఆపు చేయవలసి వస్తున్నది. అధికారవర్గాలను అనుసరించి గుంటూరుజిల్లాలో రు. 11 లక్షలతో ప్రారంభించవలసిన పశువుల అభివృద్ధి పథకం ఈ కారణముగానూనుకోవలసి వస్తున్నది.

గన్నవరంలో కేంద్రప్రభుత్వ పథకముగా పందులపెంపకం మరియు వీరి సాంపాన్ని నరఫరాచేసే పథకము ప్రారంభించబడిఉన్నది. దీనికి కలసిన విదేశీమారక ద్రవ్యంగూడా మంజూరు చేయబడినది. ఈకేంద్రంపై రు. 12నుండి 18లక్షల వరకు ఖర్చు చేయబడినది. కేంద్రప్రభుత్వం ఈస్కీమునుగూడా ఉపసంహరించుకొన్నది. పందిమాంసం తయారీఫ్యాక్టరీ ఉత్తరప్రదేశ్‌లోని అలీగర్‌లో కలదు. ఇట్టి ఫ్యాక్టరీ ఒకటి గన్నవరంలో ఏర్పరచవలసి రోజుకు 50 వందులు కావలసివచ్చే విధముగాచర్యలకు పదు. పెట్టే కేంద్రప్రభుత్వసహాయంతో ప్రారంభించిన మరొక స్కీముగూడా విరమించబడినది. రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి కేంద్రప్రభుత్వంతో ఈ పథకాలగూర్చి సంప్రదించగలరు.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంటు రిజిష్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లుగాని గుప్త రోగము గలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షల రోగులను బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క వరోగమైన, పైల్స్, దమ్ము మీకు ఏవిధమైన సంతోషము లేకుండ బాగుగా చేయబడును. నరముల బలహీనత విజిలిమిషన్ లతో చేయబడును ఒకే రోజుబాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్ -(ఏ.పి.)

కేరళలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన

కమ్యూనిస్టు ప్రభుత్వంకన్న మంచిదని అతివాద నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ వివరణ

త్రివేండ్రం, మే 6

కేరళలో మిశ్రమ ప్రభుత్వానికి ప్రయత్నించడమే మంచిదని వామపక్ష కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అభిప్రాయము వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ కన్న కేరళలో కనీస కార్యక్రమాలకు అంగీకారం కుదిరిన భిన్నపక్షాల మిశ్రమ ప్రభుత్వం మంచిదని ఆయన వివరించారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ కేరళలో మిశ్రమప్రభుత్వ స్థాపనకే కోరుకుంది గాని కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని కాదని కూడా ఆయన స్పష్టపరిచారు.

వామపక్ష కమ్యూనిస్టు డిటేన్యూలందరి విడుదలతర్వాత తిరుచూరులో పార్టీ సెక్రటేరియట్ సమావేశం జరిగిన అనంతరం శ్రీ నంబూద్రిపాద్ విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్నారు

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టుపార్టీల మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశముందని తమపార్టీ సెక్రటేరియట్ భావించినట్లాయన చెప్పారు, కనీస కార్యక్రమాన్ని ఆధారం చేసుకొని సహకరించగల పార్టీలను సన్నిహిత పరచేందుకు కృషి జరుగాలన్నారు.

కనీస కార్యక్రమమంటే పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు భూస్వాముల పట్ల శీఘ్రదాడులుచూపే వస్తుత విధానం మార్చడం, కేంద్రం కేరళపట్ల చూపే నిర్లక్ష్యాన్ని అంతం చేయడం, ఉద్యోగులందరికీ సరసవేతనాలు అందజేయడం-అని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

ఇద్దరు వర్తకులకు శిక్ష

హైదరాబాదు, మే 6

రాజమండ్రి నిమ్మం వ్యాపారస్తులు ఇద్దరికి బ్లాక్‌మార్కెట్ ధరలకు నిమ్మకాయలు విక్రయిస్తున్నందుకు చెరిరెండు నెలల కఠిన శైక్షిక వరసగా రు. 500 రు. 50జరిమానా రాజమండ్రి అడిషనల్ జిల్లా మున్సిఫ్ మెజిస్ట్రేటు విధించబడినది.

16 వ సంయుక్త వారం

ఉన్నప్రమాణాలతో

ఆత్మగౌరవం

ఉత్తమోదయకర్త వేదవ్యాస

దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30
మరియు రోజ్ - కరీంనగర్
ప్రభాత్ - ఖమ్మం

19 వ సంయుక్త వారం
కరణపేయమైన పాటలు గల చిత్రం
కల్పనాలోక్ :
కాజల్
(తుష్టుమ్ కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని,
హెలన్ & మహమూద్
దర్శకత్వం: రామ్మహేశ్వరి
సంగీతం: రవి

లిబర్టీ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
తురియ రీగల్ లక్ష్మి
పొరంగాబాద్ గుల్బర్గా
శారదా గులార్
వాంకిడ్ యం. బిజర్
ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

నేడే చూడండి:

తా: ఎన్. టి. రామారావు,
వి. సరోజాదేవి.
రీగల్
కైరతాబాద్, హైదరాబాద్
ఆటలు: 8-00, 6-30, 9-50

చాంద్రమాన సర్వధారి సంవత్సర
వైశాఖ కృష్ణ తదియ
రా 1-11 జ్యేష్ఠ రా 12-31
ఉద 5-51 మొ: 7 21 వరకు
(శాలివాహనశకము : 17-2-1888)
7-5-1966 శనివారము

గోలకొండపత్రిక
రిజిస్ట్రేషన్ నెం. 35280
7 మే 1966 శనివారం

ఆకలి చావులు

ఆహార ధాన్యాలను గురించి ఆందోళన సాగించిన తొలి ఘనత కేరళకు దక్కింది. ఎంతో తీవ్రవాద రాష్ట్రంగా గుర్తింపబడిన కేరళను మించిపోయి దాదాపు 45 ప్రాణాలను బలిచేసుకొని ఆహారాందోళనను సాగించిన రెండో రాష్ట్రం పశ్చిమ బెంగాల్. ఇప్పుడు పంతు ఒరిస్సాకు వచ్చింది. జాతిపరిస్థితులు తీవ్రతరమై ప్రజలు నానాయాతనలూ పడుతుంటే ప్రభుత్వం కనులు తెరచి ధాన్యం స్వేచ్ఛగా నడిపించడంతప్ప యాతనలుంటాయని ప్రజల్ని హెచ్చరిస్తూనే ఉన్నట్లు తెలిపిన కేంద్రాహారశాఖ మంత్రి ఆ యాతనలు తీవ్రస్థాయికి రాకపూర్వమే ఎందుకు తగుచర్యల్ని గైకొనలేకపోతున్నారు? ప్రదర్శనలు, లాఠీఛార్జీలు, కాల్పులు, చావులు, మంత్రుల హుటాహుటి పర్యటనలు, చర్చలు, పరిస్థితుల్ని ప్రతిపక్షాలు తమ గుప్పిట్లోకి తీసుకొని వ్యవహరించడాలు—ఇన్ని జరిగిన తరువాతగాని ఆహార ఆందోళన పరిష్కారం కాదు. సమస్యల పరిష్కారానికి ఇప్పుడు పేర్కొన్న దశలన్నీ "తూర్పా? పశ్చిమా?" పద్ధతిని సాగుతూనే ఉండడం అనుభవంలోని విషయమే.

ఇటువంటి పరిస్థితులమధ్య ప్రతిపక్షాలవారు వెనువెంటనే పేర్కొనగల పదం "ఆకలి చావులు". ఆ మాట వినబడీ వినబడక పూర్వమే మంత్రులు నిరాకరించడమూ పరిపాటి. పార్లమెంటులో ఆకలి చావులు ప్రస్తావించబడి తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఒరిస్సాలో ఆకలి చావులు సంభవించాయన్న ఆరోపణను కేంద్రాహారమంత్రి నిరాకరించారు. అయితే పరిస్థితులు జామానికి దగ్గరలో ఉన్నాయని ఆయన ఒప్పుకున్నారు. కాని సామాన్యంగా అర్థంకాని వ్యవహారం ఆకలి చావుల వ్యవహారం. ఆకలిచావులంటే ఏమిటని ప్రతిపక్షాలు ఆరోపిస్తాయో మరి ఏదృష్టితో ఏమిటనుకొని ప్రభుత్వం నిరాకరిస్తుందో అగమ్యగోచరంగా ఉంటుంది. మన దేశంలో అనేక పరిస్థితులలో అనేకమంది దయనీయంగా మరణిస్తున్నారు. ఇప్పటివరకూ దేశంలో ఆకలి చావులు సంభవించినట్లు రికార్డులో ఉన్నట్లు తోచదు. అసలు ఆకలి చావులకు నిర్వచనమేమిటి? ఎలా చనిపోతే ఆకలి చావులవుతాయి? ఏదైనా ఒక చావుమీద విచారణ సంఘాన్ని వేసినప్పటికీ ఆ చావు ఆకలి చావు అని నిరూపించగల విధానమేమిటి?

ఆకలి చావుల వ్యవహారం చాలా విచిత్రంగా ఉంది. తిండి లేక అనారోగ్యంపాలై క్షీణించి చనిపోతే అనారోగ్యంవల్ల చనిపోయినట్లు నిర్ధారించి ఆకలి చావు కాదనవచ్చు. కుటుంబ సభ్యుల ఆకలి తీర్చలేని గృహస్థు ఆత్మహత్య చేసుకొంటే అది ఆత్మహత్య అంటారేగాని ఆకలి చావు అనకపోవచ్చు. ఆకలిబాధ తీరక నానాగడ్డికరచి ఏ రోడ్డు పక్కనో స్పృహతప్పిపడి ప్రాణాలు కోల్పోతే ఆకలిమాహారంవల్ల చనిపోయినవాడేగాని ఇది ఆకలి చావుకాదని నిర్ధారించవచ్చు. ఇలాగే ఎన్నిరకాలే చావుచచ్చినా అది ఆకలి చావుకాదనడానికి కాన్యాకారణాలు, బుజువులూ ఉంటాయి. కాబట్టి తిండిలేక చనిపోయినా ఆకలిచావు కింపకు జరుగదు. మరి ఇక ఆకలిచావుల్ని ఎవరు ఎలా నిర్వచించగలరు?

ఆకలి చావులు చచ్చేవారు కాదు ఆకలితోమరణిస్తున్నట్లు చిటీపెట్టిపోరు. అలా కాపీగా తన చావును గురించి విచారణా సంఘానికి తగు సమాచారంఅందజేసి ప్రాణత్యాగంచేసినవారు ఎవరూ ఉండరు. ఒకవేళ నిజమైన ఆకలిచావు చచ్చినప్పటికీ అది ఆకలి చావుగా నిరూపించగలిగిన పరిస్థితులను చనిపోయిన వ్యక్తి సృష్టించుకొనిపోవాలడు. అంతటి శక్తిసామర్థ్యములే ఉన్నట్లయితే ఆ వ్యక్తి ఆకలి చావునకు గురికావలసిన అవసరం ఉండదు. దారిద్ర్యానికి ఆకలికి అవినాభావ సంబంధం ఉంది కనక దరిద్రుని చావునకు సాంఘిక ఆర్థిక కారణాలను అంటకట్టడంకన్న ఆ చావును ఆకలిచావుగా స్వీకరించడంలో తప్పులేదు. ప్రతిదరిద్రునిచావూ ఆకలిచావుకాకపోయినా తిండి దొరకనిపరిస్థితులలో సంభవించే దరిద్ర మరణాలు ఆకలిచావులు కాకపోవు. అయినా వీటిని ఆకలిచావులుగా ప్రజలు గుర్తించేటంత ప్రముఖస్థాయిని పొందవు ఏచావుగానీ సర్వులకీ తెలిసి బాగోగులు విమర్శింపబడాలంటే చనిపోయినవ్యక్తి ప్రముఖుడు కావాలి; లేదా చనిపోయిన కారణం విశిష్టమైనది కావాలి. అందువల్ల నిజమైన ఆకలిచావులను కూడా కనిపెట్టగల యంత్రాంగం ఏదీ లేదు కాబట్టి ఆకలి చావుల్ని గురించి కష్టపడకపోయి లాభంలేదు ప్రతిపక్షాలు ఆకలిచావులనడం ప్రభుత్వ పక్షం కాదనడం—ఇదంతా పార్లమెంటులో "డుయెట్" వంటిదిగా పరిణమిస్తుందే తప్ప సమస్యను పరిష్కరించదు. నిర్ధారించవీలులేని అంశాలమీద గంటలకు గంటలు చర్చించి ఎవరి దారిన వారుపోవడంకన్న దేశంలో ఆహారపరిస్థితి క్లిష్టతరం కాకుండానే కట్టుదిట్టాలు చేయడం అభిలషణీయం.

మే 15 లోగా రైసుమిల్లర్ల సమస్యలను తీర్చకపోతే...

బియ్యం సరఫరా చేయమని మిల్లర్ల సంఘం హెచ్చరిక

విజయవాడ, మే 6

రాష్ట్ర ప్రభుత్వం ఆహార కార్పొరేషన్ మే 15 లోగా రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించని పక్షములో ఆ తేదినుండి కార్పొరేషన్‌కు కాము బియ్యం సరఫరా చేయ జాలమని కృష్ణాజిల్లా బియ్యం మానెమిల్లర్ల సంఘము హెచ్చరించింది.

గతసోమవారం ఈ సంఘం ఆమోదించిన ఒక తీర్మానములో ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

--

బొంబాయికి ఆస్ట్రేలియా గోధుమ రాక

బొంబాయి, మే 6

ఆస్ట్రేలియా భారత ప్రభుత్వానికి కానుకగా ఇస్తున్న 110వేల టన్నుల గోధుమలో 80వేల టన్నులు బొంబాయికి చేరినవి.

బేగంపేట విమానాశ్రయంలో 4వ తేదీన యు. ఏ ఆర్ మంత్రి డా॥ వి.ఆర్. టర్కీకి వోలు మంత్రి మీరహ్మాదలీఖాన్ స్వాగతమిచ్చారు.

అలీనరాజ్యత్రయ సమావేశం

జూన్ మాసారంభంలో ఢిల్లీలో జరుగగల సూచనలు

కొత్తఢిల్లీ, మే 6

భారత, యుగోస్లావియా, ఐక్యఅరబ్బు రిపబ్లిక్ దేశాల అధినేతల సమావేశము జరుగాలన్న సూచనను భారత ప్రభుత్వము ఆమోదించినట్లు అధికార రీత్యా తెలియవస్తున్నది.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ రాయబారి ఇస్సా అబ్దుల్ లతీఫ్ ద్వారా నాసర్, టిటోలు ఈసూచనను పంపినట్లు భారత ప్రధాని ఇందుకు అంగీకరించినట్లూ తెలియవస్తున్నది.

మూడురాజ్యాల శిఖరాగ్ర సమావేశము జూన్ మాసారంభములో జరుగవచ్చని భావించబడుతున్నది.

భారత ప్రధాని శ్రీమతి గాంధీ దేశము వదలి వెళ్ళలేని పరిస్థితులున్నట్లయిన, ఆమె ఢిల్లీవచ్చి సంప్రదింపులు జరుపుతామని నాసర్, టిటోలు సూచించినట్లు తెలియవచ్చింది.—

మాన్సుఫీల్డు ప్రతిపాదన కుచైనాహోనాయిల వ్యతిరేకత

హాంకాంగ్, మే 6

బర్మాలో గాని, జపాన్‌లో గాని వియత్నాం శాంతి సంప్రదింపులు జరుగాలని పెంటగాన్ మాన్సుఫీల్డు చేసిన సూచనను ఉత్తరవియత్నాం, చైనాలు నిరాకరించాయి.

ఈ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షులు జాన్సన్ అంగీకరించారు.

వియత్నాం పార్టీ పత్రిక "వియత్నాం కొరియర్", పీకింగ్ పీపుల్సు డయిలీలు అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని కొనసాగించుటకు వేసుకొన్న ముసుగుగా ఈ ప్రతిపాదనను వర్ణించాయి.

వియత్నాం యుద్ధములో అమెరికా స్థితి విషమించుటచేత మరొకసారి శాంతిప్రతిపాదనను చేస్తున్నదని పీపుల్స్ డయిలీ వ్రాసింది.

భారత, బ్రిటన్, జపాన్ దేశాల ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్, సోవియటు నాయకత్వం వియత్నాం యుద్ధపు కొనసాగింపునకు సాయపడుతున్నాయని కూడా పీపుల్స్ డయిలీ పత్రిక వ్రాసింది.

వియత్నాంకు సాయం చేయండి, అమెరికాను వ్యతిరేకించండి అంటునే సోవియటు అధునాతన రిపబ్లికన్లు, అమెరికా "శాంతి" సంప్రదింపులకు ప్రచారం చేస్తున్నారని ప్రకటించింది.

రష్యాలో ఫియట్ కార్ల ఫ్యాక్టరీ

క్యాథలిస్టు సంస్థతో కమ్యూనిస్టుదేశపు తొలి భారీ ఒప్పందం

రోం, మే 6

అంతర్జాతీయముగా ఎంతగానో పోటీ పడ్డప్పటికీ ఎడు కొని ఇటాలియన్ ఫియట్ సంస్థ సోవియట్ రష్యాలో బ్రహ్మాండమైన కార్ల ఫ్యాక్టరీ కర్మాణానికి తలపెట్టింది.

ఇదుకుసంబంధించిన ఒప్పందంమీద ఫియట్ సంస్థ డైరెక్టర్లు రష్యా ఉన్నతాధికారులు సంతకాలు చేశారు ఒక క్యాథలిస్టుసంస్థతో ఒక కమ్యూనిస్టు దేశం ఇంతపెద్ద ఒప్పందం చేసుకున్న సంఘటన ఇంతకుపూర్వం జరుగలేదు

రష్యాలో ఫియట్ సంస్థ వర్క్ షాపులను సమకూర్చి స్థాపించి నిర్వహించి అందజేసే కార్ల ఫ్యాక్టరీలో రోజుకు రెండువేల కార్లు తయారవుతాయట. అంటే సుమారు 780వేల కార్లు ఈ సంస్థద్వారా ఉత్పత్తి అవుతాయి.

ఫియట్ సంస్థ ప్రతిఏడు 10 లక్షల కార్లకు పైగా ఉత్పత్తి చేస్తుంది. ఈసంస్థ కుటుంబసంస్థగా ఇప్పటికీ నిర్వహించబడుతున్నది.

డేవిస్ కప్ పోటీలు

తిరువేంద్రం, మే 6

భారత పాకిస్తాన్ దేశాలకు మధ్య మే 7 మొదలు 9వ తేదీవరకు ఇక్కడ జరుగనున్న డేవిస్ కప్ పోటీలలో భారత దేశానికి ఆర్. కృష్ణన్, ప్రేమ్‌జిత్ లాల్, ఎస్.పి. మిశ్రా, ఆర్. వెంకటేశన్‌లు ప్రాతినిధ్యం వహించగా పాకిస్తాన్‌కు ఎల్. పింటో పి.ఎస్. కుమార్, జి.ఎస్. పెరారాలు ప్రాతినిధ్యం వహిస్తారు.

భారత హాకీ జట్టుకు విజయం

కోయధన (తూర్పుజర్మనీ), మే 6

ఇక్కడ పరంటిస్తున్న భారత హాకీ జట్టుకూ, తూర్పుజర్మనీ జూనియర్స్ ఎలెవన్ జట్టుకూ మధ్య గత పాయంత్రము జరిగిన ఒక మ్యాచ్‌లో భారత జట్టు 2-0 స్కోరుతో గెలుపొందింది ఈ రెండు గోల్సును ఇనాముర్రహమాన్ సాధించాడు. ఆట రెండు భాగాలలోనూ ఒక్కొక్క గోల్ చొప్పున వచ్చాయి

సాగర్ నిర్మాణం పనులు పురోగతి

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో కార్మికుల సమ్మె పరిణామం

హైదరాబాద్, మే 6

మాచెర్ల సిమెంటు కర్మాగారంలో సమ్మె మూలముగా ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన సిమెంటు సరఫరా కానందున ఏప్రిల్ 28 నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపూర్తిగా ఆగిపోయిందని అధికార రీత్యా తేలిక్కడ తెలుపబడింది.

ప్రాజెక్టు నిర్మాణంతో దినవారి వేతనాలమీద పనిచేస్తున్న కార్మికులు 80 వేలమంది ఉన్నారు. వీరందరికీఇప్పుడు ఉపాధిరాహిత్య ఏర్పడింది

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి దినానికి కనీసం 700 టన్నుల సిమెంటు కావాలి పైగా ఉభయతీరాలలోనూగల కాలువల పనులోపం మరో 150 టన్నుల సిమెంటు అవసరం, ఈ సిమెంటు అంతా మాచెర్ల సిమెంటు కర్మాగారంనుండే అందాల్సిఉంది,

డ్యూటీ చేయవలసి ఉన్న సమయములో నిద్రిస్తున్నట్లు బుజువయినందున ఇద్దరు వాచ్‌మన్‌లను సిమెంటు ఫ్యాక్టరీ అధికారులు తొలగించినందున వారిని తిరిగి ఉద్యోగాలలో పెట్టుటకు వారిని డిమాండుచేస్తూ సిమెంటుకార్మికులు సమ్మెచేస్తున్నారు.

సమ్మె ఉపసంహరింపబడేందుకు ఒక పక్క, మహాబాద్, విజయవాడ, తదితర దక్షిణాది సిమెంటు ఫ్యాక్టరీల నుండి సిమెంటు తప్పించడానికి మరో వంక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది.

ఈ సమ్మె వలన డాం నిర్మాణము ఆలస్యమై జూన్‌లో 5.9 లక్షల ఎకరాలకు నీరు పదిలే కార్యక్రమానికి అంతరాయం ఏర్పడుతుందేమోనని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు,

ఉదకమండలంలో ఉన్న ముఖ్యమంత్రికి పర్యటనలో ఉన్న ఇరిగేషన్ మంత్రికి పరిస్థితులు తెలుపబడినవి.

తొలిపాకిస్తానీ నౌక జలప్రవేశోత్సవం

కరాచీలో జరిగిన ప్రథమ నిర్మాణం

కరాచి, మే 6

పాకిస్తాన్‌లో తొట్ట తొలిసారిగా నిర్మాణమయిన నౌక అల్ అబ్బాస్‌కు నిన్న అధ్యక్షుడు అయూబ్ ఖాన్ జలప్రవేశోత్సవము జరిపారు.

మొత్తం 98 నౌకలను సంపాదించాలని పాకిస్తాన్ లక్ష్యమని పాకిస్తాన్ మూడో పంచవర్ష ప్రణాళిక 1939 పూర్తయ్యే నాటికి ఈ లక్ష్యం సాధించ కలుగుదని అయూబ్ ఖాన్ అన్నాడు.

కరాచి నౌకా నిర్మాణ కేంద్రంలో ఈ అల్ అబ్బాస్ నౌకను నిర్మించారు. పాకిస్తాన్ సహాయం యుగోస్లావియా నుండి లభించింది.

సహకార చక్కెర మిల్లుల పరిస్థితుల విచారణ

కమిటీ వేయుటకు ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, మే 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని సహకార పరపతిదారమిల్లుల స్థితిగతుల విచారణకు త్వరలో ఒక కమిటీని వేయగలదని ఆర్థికపరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు పత్రికలవారికి తెలిపారు. ఈకమిటీలో పనిచేయవలసినదిగా ప్రొఫెసర్ డి ఆర్ గాడ్గిల్ మరికొందరు చక్కెర సాంకేతికజ్ఞులు కోరబడినారు.

బెంగాల్ విప్లవకారుని మృతి

కలకత్తా, మే 6

బెంగాల్‌లోని ప్రఖ్యాత విప్లవకారుడు శ్రీఅతుల్యకృష్ణ ఘోష్ మొన్న రాత్రి తమ గృహములో చనిపోయారు. ఆయన వయస్సు 76.

ఆయనకు భార్య, పోదరుడు ఉన్నారు.

మే 26 న బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం

కామన్స్ సభలో బిల్లుఆమోదం

లండన్, మే 6

మే 26 న బ్రిటిష్‌వలస రాజ్యమైన బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యము ప్రసాదించే బిల్లును కామన్స్‌సభలో అంగీకరించారు.

స్వాతంత్ర్యం పొందినవిమ్మట ఈ రాజ్యం 'గయానా' అని వ్యవహరించబడుతుంది.

కామన్స్ సభ ఏకగ్రీవంగా యీ బిల్లును చేపామోదించింది. ప్రభువుల సభ వారుకూడా ఆమోదించిన విమ్మట రాణి ఆమోదముద్ర వేస్తుంది.

--

పాకిస్తానకు అమెరికా ఋణాలు

కరాచి, మే 6

ఇటీవల అమెరికా అధ్యక్షుడు హ్యూబర్టు హంఫ్రీ భారత పాకిస్తాన్ దేశాలు పర్యటించినప్పుడు ప్రకటించిన సహాయకార్యక్రమానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్‌కు 50 మిలియన్ డాలర్ల ఋణం మంజూరు చేసింది, ఈ ధనంతో అమెరికా వస్తువులు పాకిస్తాన్ కొనాల్సి ఉంటుంది,

పాకిస్తాన్ ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి ఇస్మాయిల్, అమెరికా అంతర్జాతీయాభివృద్ధివ్యవస్థ డైరెక్టర్ మారిస్ జె విలియమ్స్‌లు ఒప్పందంమీద సంతకాలు చేశారు

ఇదికాకుండా 15 మిలియన్ డాలర్ల ఋణాన్ని కూడా అమెరికా పాకిస్తాన్‌కు ఇచ్చింది. లాహోర్ నుండి ముల్తాన్‌వరకు 150 మైళ్ళ దూరం అధునాతన రహదారిని నిర్మించేనిమిత్తం ఈఋణం వినియోగమవుతుంది.

--

మే 9వ నెలవు

హైదరాబాద్, మే 6

శ్రీగోపాలకృష్ణగోఖలేశతవార్షిక జన్మదినోత్సవ సందర్భముగా 1966 మే 9వ తేదీ సోమవారము నెలవు దినముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యములోని కార్యాలయాలన్నిటికీ ఈనెలవు వర్తిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు గూడా ఈరోజు నెలవుదినం

ఆహార కార్పొరేషన్ ఉద్యోగుల ఆందోళన కొనసాగింపు

హైదరాబాద్, మే 6

ఆహార మంత్రిత్వశాఖలోని ఉద్యోగుల వెనుకటి సర్వీసును కొనసాగించి సర్వీసుపరిస్థితులను మెరుగు పర్చడానికి ఉద్యోగులు తమ ఆందోళన కొనసాగించగలరని ఈ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంటు డా॥ రాజ్‌బహదూర్ గౌడు నేటి ఉదయం ప్రకటించారు.

హైదరాబాద్ శాఖ ఆహార కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ-యన్. వెంకటస్వామి నిన్నటి నుండి కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరవధికంగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఆహార కార్పొరేషన్‌లోని ఉద్యోగులు తమ కేంద్ర ప్రభుత్వ సర్వీసునుండి రాజీనామాచేసి కార్పొరేషన్‌లో మళ్ళీతిరిగి కొత్తగా చేరుమని అధికారులు జారీచేసిన ఆర్డర్‌లకు విరుద్ధంగా ఈ ఆందోళన సాగుతున్నది.

....

యుగోస్లావియాలో భారత సైనిక ప్రతినిధి వర్గం పర్యటన

సికింద్రాబాద్, మే 6

లెఫ్టినెంటు జనరల్ జస్టిస్ సింగ్ నాయకత్వములో ఐదు గురు సభ్యుల భారత సైనిక ప్రతినిధివర్గం యుగోస్లావియాలో 18 రోజుల సుహృద్భావ పర్యటనకయి వచ్చింది ఈ ప్రతినిధివర్గములోని సభ్యులు రియర్ అడ్మిరల్ ఎస్. ఎస్. కోహలి, ఎయిర్ వైస్ మార్షల్ శివదేవ్ సింగ్ మేజర్ జనరల్ జి. యస్. మెహతా రక్షణోత్పత్తి శాఖకు చెందిన ఎ. పి. గుప్తా, సికింద్రాబాద్‌లో మూడు రోజులున్న తరువాత ఈ ప్రతినిధి వర్గము సైనికశిక్షణ కేంద్రాలను సైనిక సామగ్రి ఉత్పత్తి పరిశ్రమలు ఇతర కీలక సంస్థలను చూడగలదు.

యుగోస్లావియా భూగర్భ అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్‌టన్, మే 6

స్వల్ప ప్రభావంగల భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాన్ని అమెరికా నిరభ్యంతరంగా నిర్వహించినట్లుమొన్న నెవడాలో ప్రకటించారు. ఈఅణ్వస్త్ర ప్రయోగం 2 వేల టన్నుల టి.ఎన్.టి శక్తిగలదట

అమెరికా ఈ పరీక్షా నిర్వహించినట్లు ప్రకటింపబడిన అణ్వస్త్ర ప్రయోగాల్లో ఇది 15 వది.

....

నగరములో మే 14న ఉర్దూ హోమ్యరచయితల సమావేశం

హైదరాబాద్, మే 6

దేశములోని ఉర్దూ హోమ్యరచయితలందరు హైదరాబాదులో మే 14న సమావేశమవుతున్నారు రెండు రోజులపాటు జరిగే ఈ సభకు సుప్రసిద్ధ కథారచయిత శ్రీ శివచందర్ అధ్యక్షత వహిస్తారు ప్రసిద్ధ కవి. కమ్యూనిస్టు నాయకులు శ్రీ మక్దూం మొహియొద్దీన్ సభకు ప్రారంభోత్సవము చేయగలరు.

ఆహ్వాన సంఘం తెయిర్మన్ రాష్ట్ర కార్మిక కమిషనర్ శ్రీ శరత్ చంద్ ఖన్నాను నియమించారు.

మేలైన కళ్ళజోళ్ళు
డాక్టర్ల నిర్ణయం ప్రకారం
అత్యంత శ్రద్ధతో
అందమైన ఫ్రేములతో
కళ్ళజోళ్ళు
సరసమైన ధరలకు
తయారుచేయబడును
హార్డీ అండ్ కంపెనీ
124 మహాత్మాగాంధీరోడ్,
సికింద్రాబాద్ ఫోన్: 78116

ఐ. ఎ. ఎఫ్. ఏర్‌మన్ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌లో ఏర్‌మన్‌కు రిక్రూట్‌మెంట్ గలదు

వయస్సు - జూలైలో చేరిన తేదీకి 17 నుండి 20 సంవత్సరములు.

యోగ్యతలు :- మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష సాంకేతిక వృత్తులకు పైన్సు, లెక్కలు తప్పనిసరిగా చదువవలెను.

శారీరదార్ఢ్యము:— ఎత్తు 5' అంతకుపైన, చెస్టు 30" గాలి పీల్చినపుడు 32" బరువు 105 పౌండ్లకు తక్కువలేకుండా వుండాలి. దృష్టి, వినికిడి మామూలు ఆరోగ్యం సాధారణస్థాయిలో వుండాలి.

ఎంపిక :- రిక్రూటింగ్ ఆఫీసులో యిచ్చిన పరీక్షల ప్యాసగుటను బట్టి అర్హతగల అభ్యర్థులు తమ స్వంతఖర్చుపైన జేగంపేట, ఏర్ ఫోర్స్ స్టేషన్, ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసులో దిగువనుదాహరించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రతి సోమవారం ఉ॥ 7-30 కు హాజరుకావలెను.

(1) విద్యాయోగ్యతల సర్టిఫికెట్ (మెట్రిక్/ఎస్ఎస్ఎల్సి/ఎస్ఎస్సి)
(2) గెజిటెడ్ ఆఫీసర్, హెడ్‌మాస్టర్ లేక ప్రిన్సిపాల్ దే పంతకంలేని గత 6 మాసములలోపు యివ్వబడిన నడవడి సర్టిఫికెట్.

దిగువ ప్రదేశాలలో కూడా అభ్యర్థుల ఇంటర్వ్యూ, పరీక్ష చేయబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు ఖురు: 1966 మే 12, 13 తేదీలు ఉ॥ 9.0 గం॥
" " నెల్లూరు: 1966 మే 16, 19 తేదీలు మ॥ 12.0 గం॥
" " కాకినాడ: 1966 మే 25, 26 తేదీలు మ॥ 12.30 గం॥

అభ్యర్థులు సికింద్రాబాద్‌లో పరీక్షలు, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష పూర్తయి తుదిగా పంపించేవరకు 4, 5, రోజులు వుండవలెను. భోజనవసతులు వారే చూచుకోవలెను. మొదటిరోజు అనుమతించిన అభ్యర్థులకే తరువాత రోజులలో పరీక్షించబడును,

DA-1(24)/66

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందడమరు

ఒక వేళ మీరు చిన్న తనములో కుడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దివ్యమైన ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గ్రహణ మెంటు రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

పురుషుల యొక్క బలహీనతకు ముందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము ఉ॥ 8 గం॥ నుండి 1 గం॥
సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు సెంట్ మేరీస్‌రోడ్, మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్.

కొన్ని ప్రాంతాలలో మాత్రమే అత్యవసర పరిస్థితి అమలు

పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టదలచినట్లు హోంమంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, మే 6

అత్యవసర పరిస్థితి అవసరమున్న ప్రాంతాలలో కొనసాగించుటకు వీలుగా ఒక బిల్లును ఈ మెపార్లమెంటు సమావేశములోనే ప్రవేశపెడదలచినట్లు నుబ్బామని రాజ్యసభలో హోంమంత్రి శ్రీ నందా చెప్పారు.

ఈచట్టమువల్ల, రాష్ట్రాలు తమంతతాము దేశరక్షణ చట్టాన్ని అమలు జరిపే అవకాశము ఉండదన్నారు ఏ ప్రాంతము లోనయితే అత్యవసర పరిస్థితి ఉంటుందని నే ప్రదము తెలిసిందో ఆ ప్రదేశాలలో తప్ప, మరే రాష్ట్రములోనూ, ముఖ్యమంత్రులు దేశరక్షణ చట్టాన్ని ఉపయోగించే అవకాశం ఉండదన్నారు.

దేశరక్షణ దృష్ట్యా ఇట్టి విపరీత అధికారాలు ప్రభుత్వానికి అవసరమని శ్రీ నందా అన్నారు.

తెల్లట డెట్ మాత్రమే మీ తెల్లటి బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మీ రంగు బట్టలను ఎంతో శుభ్రముగాను వుతుకును. ఆధునిక డెట్ మాత్రమే మనాయాసముగా .... మీ బట్టల మన్నికను పోగొట్టకుండా అలాగ వుతుకును.

స్టైన్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.



హైదరాబాదు-ఎ

ఆదివారం మే 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆం-వా, 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 లలిత సంగీతం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా; 8-30 హైదరాబాద్ బి వళె, 9-30 సర్గం, 10-00 మరాఠీ శ్రోతలు, 10-30 కన్నడ శ్రోతలకు, 12-30 ఇచ్చోంకేలియే, 1-00 రంగవల్లి, 1-30 ఆం-వా, 1-40 చిత్రసీమ, 1-50 తె-వా, 2-00 లలిత సంగీతం, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, పిలుపు పాట, దళకుమార చరిత్ర, రెండవ భాగం, రచన: నిర్వాణ: "ఉషశ్రీ" 3-00 నాటిక.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వళె, 6-00 ఆం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయికవిషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 సకుస్యాపూరణం. 7-45 మన ఇరుగు పొరుగుల సంస్కృతి: ఉత్కలుల సంస్కృతి ప్రసంగము, 7-55 విరామ సంగీతము, 8-00 ఆంగ్ల ప్రసంగం, 8-10 విరామ సంగీతం. 8-15 ఈమాసపు పాట: 8-20 నగరవాణి 8-30 ఆంగ్ల ప్రసంగం, 8-50 విరామ సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 గోపాలకృష్ణ గోఖలే, రూపకము (తెలుగు), 10-00 ప్రసంగం (ఉర్దూ), 10-15 తెలుగుగీతాంజలి: స్వీయకవిత అచంట జానకిరామ్, 10-30 ఆం-వా. 10-35 జనగణమన.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వళె, 8-30 సంగీతామృతం. టి. కె. రంగాచారి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 వి. కాలమత్రిహ్మణ్య భాగవతర్, 1-00 హైదరాబాదు ఎ వళె 2-10 వాద్య సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వళె.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వళె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వళె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎ వళె. 10-00 సోలో నాగభూషణం: వయొలిన్, 10-15 హైదరాబాదు ఎ వళె, 10-35 జనగణమన.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆం-వా, 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్య సంగీతం, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు): 7-30 అమరవాణి, వ్యాయామవైశిష్ట్యాలు - దేశాల దృశ్యాలు, ప్రసంగము. డా॥ జి. వి. కృష్ణారావు. 7-45 సుజన్ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బొమ్మరిల్లు, ఆదర్శాలు: ఆదర్శమూర్తులు: విశ్వనాథ కర్ణ రూపకం.

మ॥ 12-30 క్లాసికెట్: 1-00 రంగవల్లి, 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా.

8-00 "గోలా" వాటిక టాగూర్ మూలమునకు, రేడియో అనుసరణ, రచన: వింజమూరి శివరామారావు.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 ఆత్యుదయ పథకం - పేటెంటు పొప్పాక బొమ్మల తయారీ రూపకం, 6-00 ఆం-వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, 7-30 సరస వినోదిని, 7-45 చిత్రతరంగిణి, 8-00 ఆంగ్ల ప్రసంగం, 8-10 విరామ సంగీతం, 8-15 ధనక్, హిందీలో కార్యక్రమము, 8-30 ఆంగ్ల ప్రసంగము, 8-50 విరామసంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఫోకస్, 9-30 ప్రకటింపబడును: 10-30 ఆం-వా, 10-35 జనగణమన



శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

హైదరాబాదు, మే 6

సర్వశ్రీ పరాభవ నామ సం॥ వైశాఖ బ॥1 గురువారం తి. 5వ తేదీ రోజున ఆరంభించి వైశాఖ బ॥ 9 శుక్రవారం 13 వ తేదీవరకు శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చిక్కడపల్లి మందిరంలో ప్రతిదినము ఉదయం గం 8 నుంచి వేదపారాయణ హోమములతో హరదాదులు, శ్రీస్వామివారి సేవలు మధ్యాహ్నం గం॥ 12 వరకు జరుగును సాయంత్రం గం॥ 6 నుంచి శేషవాహనాది సేవలు గం॥ 1 నుంచి హారతిధర్మ, భజనలు సమయానుకూలముగ జరుగును. వైశాఖ బ॥ 5 సోమవారం 9-5-66 సాయంత్రం గం॥ 6 నుంచి శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవము, వైశాఖ బ॥ 7 బుధవారం 11-5-66 రోజున సాయంత్రం గం॥ 6 నుండి శ్రీస్వామి వారు రథముపై వేంచేసి రాత్రి గం॥ 11 వరకు శృంగార రథోత్సవము అనేక బాయిద్య విశేషములతో జరుగును వైశాఖ బ॥ 9 శుక్రవారం 13-5-66 శృంగార డోలోత్సవము జరుగును.

7వ తేదీన శనివారం నవమీపక్కు బాయి. ది. 9వ తేది భక్తరామదాసు, పాటకములు ప్రదర్శింపబడును. 8, 10 తేదీలలో లక్ష్మీపర్సిహ్మ శర్మ భాగవతార్ చే హరికథలు జరుగును.

మైకేల్ స్కాట్ టేపురికార్డులు, రహస్యపత్రాలు

భారతప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నటు ఫిర్యాదు

లండన్, మే 6

రెండు రోజుల క్రితము దేశము నుండి బహిష్కరింపబడిన మైకేల్ స్కాట్ నేడు లండన్ చేరారు. దేశం వదలి వెళ్ళేముందు, తమ టేపురికార్డులనూ రహస్య పత్రాలనూ భారత ప్రభుత్వము స్వాధీనము చేసుకొన్నదని మైకేల్ స్కాట్ చెప్పారు.

కామన్వెల్త్ శాఖవారిని ఈ విషయములో జోక్యము కలిగించుకొమ్మని కోరనున్నామని కూడా చెప్పారు

నాగా సమస్యా పరిష్కారములో మూడవ బారి మధ్యవర్తిత్వము వల్ల ఏమైనా లాభము ఉంటుందేమోనన్న ఆశతో, గత పదంబరులో బర్మా నాయకులనూ, బర్మా రాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని కదలించి చూచానని స్కాట్ చెప్పారు.

ఉభయ పక్షాలవారిలో విశ్వాసము ఉన్నంతకాలము రాజీచేయుటకు సాధ్యమేనని, మిత్రత్వము, సహకారం నెలకొల్పుటకే తామింత కాలమూ కృషిచేస్తూ వచ్చామని స్కాట్ అన్నారు.

4వ ప్రణాళికలో మైనరు ఇరిగేషన్‌కు రూ. 24 కోట్లు

మచిలీపట్టణం, మే 6

4వ పంచవర్ష ప్రణాళికా కాలములో, మైనరు ఇరిగేషన్‌కు సుమారు 24 కోట్ల రూపాయలు కేటాయించినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు చెప్పారు.

కైకలూరు పంచాయతి సమితి మంత్రికి సన్మానము చేసింది. ఈ సందర్భములో ప్రసంగిస్తూ, పరద నిరోధక పథకాన్ని అమలు జరిపితే కొల్లేరు పరన్సు కాళ్ళిరు పరన్సువలె తయారు అవుతుందన్నారు.

వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సబ్సిడీ

లోకసభలో డా॥ కె.ఎల్. రావు ప్రకటన

కొత్తఢిల్లీ, మే 6

1966వ సంవత్సరము జనవరి 1వ తేదీనాటికి యూనిట్‌కు 12 పైసలకు మించి విద్యుచ్ఛక్తి రేట్లు చెల్లిస్తున్న వ్యవసాయ కనెక్షన్లకు సబ్సిడీ ఇచ్చుటకు ప్రభుత్వము నిశ్చయించినదని నిన్న లోకసభలో డా॥ కె. యల్. రావు చెప్పారు.

1966-67 నుండి మూడు సంవత్సరాలపాటు ఈసబ్సిడీ ఖర్చును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయనికూడా వీరు చెప్పారు.

4వ వారం

ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రం

ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే)

(ఈస్టుమన్‌కలర్, ప్రింట్‌స్కోప్)



శా॥ ఫ్రిడిక్ స్టాఫర్డ్.
మైలెన్ డెమాన్‌గెట్,
దర్శకత్వం: ఆండ్రీ హానీబెలె

అశోక్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9 30

-విజయ రిలీజ్

నేడే చూడండి

నటరాజ్ సినిమా

సికింద్రాబాద్

స్వాతంత్ర్య సమరగాథ

పద్మినీ పిక్చర్స్:

వీరపాండ్య కట్టబ్రహ్మన

(తెలుగు గేవాకలర్) కొత్తప్రింటు

దర్శకత్వం: బి. ఆర్. పంతులు

శా॥ శివాజీగణేశన్, జెమినీగణేశన్, పద్మిని, రాగిని, ఎస్. వరలక్ష్మి,

ఆటలు: 2-00, 5-45, 9-30

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥

అనార్కలి

(తెలుగు)

శా॥ అంజలి, నాగేశ్వరరావు, రంగారావు, కన్నాంబ.

రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

11వ సంయుక్త వారం

మిమ్ముల కవ్వించి, నవ్వించే అనుపమాన హాస్యరస గాథా చిత్రం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యుల

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య | నిర్మాత: తోట సుబ్బారావు | సంగీతం: ఘంటసాల

శా॥ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్ విజయ, ఎల్. విజయలక్ష్మి, భానుదేవి, ముక్కామల, పద్మనాభం, రోజారమణి, రాజబాబు, అల్లు రామలింగయ్య.

సాగర్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

4వ వారం లక్ష్మీటాకీస్-(వరంగల్)

---పూర్ణా పిక్చర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

రాహుల్ మహల్ ముషీరాబాద్ (హైదరాబాద్) | విజయలక్ష్మి అమీర్‌పేట | సెలెక్ట్ బోలారం

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

విశ్వశాంతి పిక్చర్స్ సమర్పించు, మంజులా సిండికేట్స్:

* యెవరా స్త్రీ? * తెలుగు

శా॥ బి నరోజాదేవి, ఎమ్.జి.రామ్‌చందర్, సంబియార్, నగేష్ మనోరమ

నిర్మాత: వి. విశ్వేశ్వరరావు | దర్శకత్వం: శంకర్

మరియు | కిష్ణా మహల్ నారాయణగూడ | శ్రీనివాస్ మహల్ ఖమ్మం మెట్టు

--వాణి రిలీజ్

నేడే చూడండి | నేడేచూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పణ

విజయవాహినీ పిక్చర్స్ వారి

నవరాత్రి

జమ్మలమడుగు ఏవిసుబ్బారావు దర్శకుడు పి. యెల్లారావు

బసంత్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రామా-వరంగల్ | పిక్చర్ పాలెస్-విజయవాడ

-నవయుగ

10వ సంయుక్త వారం

"దేఖో మెరా దిల్ మచల్ గయా" | "దిల్లి ఉడి....ఉడ్ తో ఛలి"

"గుస్తాఖ్ మాఫ్" | "బహారోం పూల్ బర్సావో"

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

* సూరజ్ * (టెక్నికలర్)

శా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిడ్, ఆగ, జానీవాకర్

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి | దర్శకత్వం: టి. ప్రకాశరావు | సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్ (పర్ కండిషన్లు), హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటల సమయాల్లో మీ సీట్లు రిజర్వు చేసుకోండి

మరియు అశోక్ - నిజామాబాద్, రీగల్ - జాహీరాబాద్ | శ్రీవిజయ - హన్మకొండ, త్వరలో: రీగల్ - వరంగల్

--అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయం

టెండర్ నోటీసు

నెం: 8665/D1/66-1 | తేది. 5-5-1966

దిగువ సూచించిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు డివిజన్, డ్రయినేజ్ డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్‌లలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్ల కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేదీ	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేదీ
1	2	3	4	5	6	7	8	9
1.	బేగంపేట ప్రకాశంనగర్‌లో ఓపెన్ సర్వేస్ డ్రెయిన్ల నిర్మాణం.	k2	4,810/-	120/-	ఒక నెల	5/-	9-5-1966	12-5-1966
2.	సికింద్రాబాద్ జీ రా పార్క్ వద్ద యూరినల్-కమ్-టాయిలెట్ నిర్మాణం.	,,	3,410/-	86/-	,,	5/-	,,	,,
3.	మసీదు రైల్వే క్వార్టర్స్ గేటునుండి ప్రస్తుతంవున్న సుభాష్‌రోడ్ విస్తరణ.	,,	4,440/-	111/-	,,	5/-	,,	,,
4.	జన్సీబాల్ పేట పబ్లిక్ ట్యాంకునుండి కవాడిగూడలోవున్న డ్రైనేజి వరకు వరదనీటి డ్రెయిన్ నిర్మాణం.	,,	37,282/-	932/-	,,	10/-	,,	,,

(1) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే 16-5-1966 సా॥ (భారత కాలమానం) 3-00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అట్టి వాటిని అదేరోజు సాయంత్రం 4-0 గం॥ తెరువబడును.

(2) షెడ్యూళ్లలో టెండర్ డాక్యుమెంట్లు ఈ కార్యాలయం నుండి 12-5-1966 సా॥ 3-00 నుండి 5-00 గం. మధ్యన పైన పేర్కొన్న 7వ కాలంలోని పైకం చెల్లించి పొందవచ్చును. అట్టి పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో పైన పేర్కొన్న 8 వ కాలంలోని తేదీన చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) ధరావతు పైకం సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్లలో పేర్కొనవలెను.

(4) ఇంతకుముందు పంపించనియెడల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండర్‌తోటే జతపరచవలెను.

(5) పని మద్రాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం నిర్వహించాలి.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - సికింద్రాబాద్ - డివిజన్, అడిషనల్ కమీషనర్ లేక మంజూరీచేయు అధికారికి హక్కు గలదు.

(సం) టి. ఎన్. లక్ష్మీనారాయణ,
అడిషనల్ సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

100% Waterproof
TARPAULINS
and CANVAS
GANGJI DAMJI & Co.
TALPATRIWALA
34/36, VeerVithal Chandan St., Masjid Bunder Road., Bombay-3 Tel: 326952 Grams: 'Polin cover'

మిజోలతో చర్చలు మాటేలేదు

శ్రీ గుల్జారీలాల్ నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 6

మిజో విప్లవకారులనుండిగాని వారి తరపునగాని వక్తుత్వంతో సమాలోచనలకు ఎట్టి ప్రతిపాదన రేరివా ఆలోచించే మాటేలేదని నేడు రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి శ్రీగుల్జారీలాల్ నందా స్పష్టంచేశారు.

4వ సంయుక్త వారం

విద్యావేత్తలు ఉన్నతముగా పొగడుచున్న "గైడ్" చిత్రం చూడండి

నవకేతన్ ఇంటర్నేషనల్స్:

* గైడ్ *

(న్యూయార్క్‌లో ప్రొజెక్షన్ కాబడి ప్రింట్లు తయారు చేయబడినవి)



నిర్మాత: దేవానంద్ దర్శకత్వం: విజయానంద్ సంగీతం: ఎస్. డి. బర్మన్

తా॥ దేవానంద్, వహీదారెహమాన్, కిశోర్ సాహు, లీలాచిట్నిస్, జాగీర్‌దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులరాణి.

ప్యాలెస్ (హైదరాబాద్) అజంతా (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 2-45, 6-0, 9-30.

రెండు థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్ కౌంట్లి మెంటరీలు చెల్లవు

ప్రారంభమున తప్పక చూడండి:

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం

తెలుగులో హాస్య ప్రధాన చిత్రాలు చాలా తక్కువ ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం ఆంధ్రుల నందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య ప్రధాన సాంఘిక చిత్రం

తా॥ శోభనబాబు, గీతాంజలి పద్మనాభం, వాడిశ్రీ, రమణారెడ్డి, పేకేటి శివరాం, బాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ నాగయ్య.

సంగీతం: ఎస్. పి. కోదండపాణి

ప్రభాత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

ప్రథమ శ్రేణి ఆటగాడుగా ఖన్నా

బొంబాయి, మే 6

భారత బ్యాడ్మింటన్ సంఘం కార్యవర్గంవారు ఇచ్చట సమావేశమై ఈ సంవత్సరానికి బ్యాడ్మింటన్, ఆటగాళ్ళ శ్రేణులను ఈ విధంగా ప్రకటించారు:

పురుషుల సింగిల్స్: (1) దినేష్ ఖన్నా, (2) దీపుఘోష్, (3) సురేష్ గోయెల్.

పురుషుల డబుల్స్: దీపు, రోహన్ ఘోష్. మహిళల సింగిల్స్: మీనాక్షి పరోఖీని ఆప్షే.

పంజాబ్‌లో ఛాంపియన్ షిప్స్

మరునటి జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు పంజాబులో జరగనున్నట్లు భారత బ్యాడ్మింటన్ సంఘం ప్రకటించింది. స్థలం, తేదీల వివరాలను తరువాత ప్రకటిస్తాయి.

హెన్రీపాల్ హాకీ టాఫీ: ఏ. ఓ. సి. కి విజయం

హైదరాబాద్, మే 6

ఇక్కడ పోలీసు మైదానములో జరిగిన హెన్రీపాల్ స్మారక హాకీ టోర్నమెంటు కట్టకడపటి పోటీలో విజయం పొందిన ఏ. ఓ. సి. కేంద్రం జట్టు టాఫీ కైవసం చేసుకున్నది. ఈ జట్టు ఆంధ్ర ప్రదేశ్ పోలీసుజట్టును 2-1 స్కోరుతో ఓడించింది. ఈ ఉభయ జట్లకు మధ్య లోగడ రెండు పర్యాయాలు జరిగిన ఫైనల్స్ మ్యాచ్‌లు జయాపజయాలు లేకుండా సమాప్తమయినవి.

నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటు

హైదరాబాద్ ఫతేమైదాన్‌లో జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటు ప్రథమ రౌండు పోటీలో హెడ్ క్వార్టర్స్ పోలీసుజట్టుస్థానిక గ్యాస్ హౌస్ జట్టును 8-1 స్కోరుతో ఓడించింది.

వెంకట్ రావ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

ఇక్కడ జరిగిన బి. ఎస్. వెంకట్ రావుస్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటు మొదటి రౌండు మ్యాచ్‌లో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ జట్టు వజీర్ సుల్తాన్ జట్టును 5-1 స్కోరుతో ఓడించింది.

జాతీయ బాక్సింగ్ పోటీలకు రాష్ట్ర జట్లు

జూన్ మూడవ వారంలో కలకత్తాలో జరుగనున్న జాతీయబాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే నిమిత్తం పాఠశాలలు పాఠశాలేతర బాక్సింగ్ జట్లను పంపించడానికి రాష్ట్ర బాక్సింగ్ సంఘము నిశ్చయించింది. రాష్ట్ర జట్టులో 21 మంది బాక్సర్లు, ఇద్దరు జడ్జీలు, ఒక మేనేజరు, ఒకశిక్షకుడు వుంటారు.

రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులో ఇక్కడ శిక్షణశిబిరాన్ని ప్రారంభించారు. కామ్రేడ్, కె. ఆర్. శ్రీనివాసన్‌లు శిక్షకులుగా నియుక్తులయ్యారు.

రాష్ట్ర రోడ్ రేస్ సంఘానికి పరిగణన

ఆంధ్రప్రదేశ్ రోడ్ రేస్ సంఘానికి భారతజాతీయ రోడ్ రేస్ సమాఖ్య యొక్క పరిగణన అభించినట్లు సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. సి. సింగ్ తెలియజేశారు.

నగరంలో జాతీయ జూడో ఛాంపియన్ షిప్స్

ప్రథమ జాతీయ జూడో ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ నగరములో మే 30 వ తేదీన ప్రారంభం కానున్నట్లు, భారత జూడో సమాఖ్య కార్యదర్శి డాక్టర్ కిసోల్కర్ ప్రకటించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో ఎనిమిది రాష్ట్రాలు పాల్గొంటాయి.

ఆంధ్ర ప్రదేశ్ జూడో సంఘం ఆధ్వర్యములో ఫతేమైదాన్‌లో మే 8 వ తేదీనుంచి పదిరోజుల పాటు జూడో శిక్షణ శిబిరం జరుగుతుంది. శిక్షణ పొందగోరేవారు డాక్టర్ కిసోల్కర్ - సుల్తాన్ బజారులో డిల్షాద్ టాకీస్ ఎదురుగా - ను సంప్రదించవచ్చు.

అంతర జిల్లా వాలీబాల్ టోర్నమెంటు

హైదరాబాద్ కేంద్ర వాలీబాల్ సంఘం ఆధ్వర్యంలో అంతర జిల్లా వాలీబాల్ టోర్నమెంటు జరుగుతుంది. ఇది రాష్ట్ర ఒలంపిక్ సంఘం పక్షాన నిర్వహించబడుతుంది.

మే 20 వ తేదీవరకు ఎంట్రీలను స్వీకరిస్తారు. ఎంట్రీ ఫీజు లేదు. ఆటగాళ్ళకు భోజన వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తారు.

నేటి రాత్రి నేటి రాత్రి

విషాదాత్మక చిత్రమని ప్రేక్షకులు పొగడుచున్నారు.

కే. ప్రొడక్షన్స్:

"దిల్ దియా దర్ద్ లియా"

(ఈస్ట్‌మన్ కలర్)



తా॥ దిలీప్ కుమార్, వహీదారెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, రాణి, ఎస్. నజీర్, నప్పు దులారి, జానీవాకర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్ సంగీతం: నౌషాద్ పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

మొదటి వారమంతా రోజు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

నేడు రేపు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

మొదటి వారమంతా రోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-30, 9-30

నిరాశపొందక ముందుగా రెండు ఉన్నత తరగతులకు రిజర్వు చేసుకొనండి

అన్ని థియేటర్లలో ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం॥ మరియు సా॥ 4-00 నుండి 6-00 గం॥ వరకు

మరియు నాజ్ - పర్భణి రమేష్ - నిజామాబాద్

—విజయ రిలీజ్

బాలవికాస్ వార్షికోత్సవం

హైదరాబాద్, మే 6

ఆంధ్ర బాలానంద సంఘము ఆధ్వర్యములో నడుపబడుతున్న బాలవికాస్ కె. జి. శాఖ పిల్లలు ఏప్రిల్ నెల 30 వ తేది ఆదివారము వారు వార్షికోత్సవము జరుపుకున్నారు. శ్రీ యల్. బుల్లయ్య డి. పి. ఐ (ఉన్నత విద్య) అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ కె. పూర్ణచంద్రరావు సభికులను ఆహ్వానించారు. "బాలవికాస్" పత్రికా సోపాధ్యాయిని శ్రీమతి పి. సుధాదేవి తమ సాంవత్సరిక నివేదికలో, పిల్లల మనస్తత్వాన్నను సరించి వారి అభిరుచులను ప్రోత్సహించుటలో తీసికొంటున్న ప్రత్యేకశ్రద్ధను తెలియజేశారు. సంఘాధ్యక్షురాలు శ్రీమతి విశ్వావతి శామేశ్వరి (రేడియో అక్కయ్య) బాలలు మానసిక, వైజ్ఞానిక పురోభివృద్ధి కొరకు జరుగుతున్న సంఘము జరుపుకున్న వివిధ కార్యక్రమాలను వివరించుతూ, బాలల గ్రంథాలయ పఠనాలయానికి ఒక విశాలమైన హాలు కావాలన్నారు.

శేంద్ర పాంథిగ సంతేమ బోర్డు వారు ఇచ్చిన ధన సహాయముతో బాలలకు ఏర్పాటాపంచి ఇచ్చినట్లు ఈయేడు గూడా వేసవి ఆటల కోసము, సంఘముయొక్క అరుశాఖలకు ఆట వస్తువులుపంచి ఇచ్చారు. బాలవికాస్ తరగతులలో చదువు, ఆటలలో గెలుపొందిన చిన్నారి పిల్లలకు బహుమతులు, ప్రాంచి యూనిట్లకు ఆటవస్తువులు, శ్రీమతి సంయుక్త బుల్లయ్య బహూకరించారు. కుమారి పి. శమంతకమణి వందన సమర్పణ. ఆతరువాత బాలల వైజ్ఞానిక ప్రదర్శనతో ఆ నాటి ఉత్సవము ముగిసింది.

ఎంట్రీలను హైదరాబాదు, ఛార్మినార్ విక్టరీప్లే గ్రౌండు కార్యాధికారి పంపించాలి

ఆసియా యువజన ఫుట్‌బాల్

జపానుపై ఇండియావిజయం

మనీలా, మే 6

ఇక్కడ జరిగిన ఎనిమిదవ ఆసియా యువజన ఫుట్‌బాల్ టోర్నమెంటులో గ్రూప్ మ్యాచ్ ఒక దానిలో భారతజట్టు జపాన్ జట్టును 2-0 స్కోరుతో ఓడించింది. ఈ రెండు గోల్స్‌కూడా ఆట ఉత్తరార్థములోనే వచ్చాయి. వీటిని పి. కుమార్ సుర్, పి. పి. కన్నన్ లు సాధించారు.

భారత, బర్మాజట్లకు మధ్య లోగడ జరిగిన గ్రూప్ 1 మ్యాచ్ ఒక దానిలో బర్మా 2-0 స్కోరుతో గెలుపొందింది.

గ్రూప్ 2 మ్యాచ్‌లో మలేషియా యాజట్టు సింహళ జట్టును 4-1 స్కోరుతో ఓడించి సెమిఫయినల్స్‌కు చేరింది.

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయ సర్వసభ్య సమావేశం

హైదరాబాదు, మే 6

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం కార్యదర్శి గారిలా ప్రకటిస్తున్నారు-

మే 1- 1966 ఆదివారం సాయంత్రము 5 గంటలకు జరుగవలసిన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం సర్వసభ్య సమావేశం కోరం లేకందున వాయిదా వేయబడినది. వాయిదా వేయబడిన సర్వసభ్య సమావేశం తిరిగి 11 మే 66 బుధవారము సాయంత్రం 6.30 గంటలకు జరుగును.

ప్రకటన

ఇందుమూలమున అందరికి తెలియజేయునదేమనగా సిరాజుద్దీన్ జాబుఖా, నివాసము: సికింద్రాబాద్ వారి వద్ద నుంచి నిర్మల్‌లో వున్న నెం. 5-5-81 గల వారి ఇంటిని సామారామారెడ్డి వల్లు గంగారెడ్డి, నివాసము:- చిన్న కందెల, జిల్లా నిర్మల్ అయిన నేను ఖరీదు చేసినయనా ఇవ్వనైనది. కావున దీని విషయమయి ఎవరికైన ఎట్టి అభ్యంతరములు వున్నయెడల వారము రోజులలోపల తెలుపవలెను తదుపరి ఎట్టి ఆక్షేపణలు చెల్ల చేరవు. రిజిస్టరీ చేసుకోబడును.

ఇట్లు
సామారామారెడ్డి
C/o పి. నర్సారెడ్డి
అడ్వొకేట్,
తేది: 8-5-66. నిర్మల్.

బహిరంగ ప్రకటన

సరూర్‌నగర్ వద్ద, లింగోజిగూడలో శ్రీ సంధారలి ప్రాధివములో వున్నట్టి "బాగ్-ఇ-లేగం సాహెబ్" అనే పేరుతో గల పెద్ద గార్డెను మరియు దానిలో వున్న రెండు పురాతన గృహములను కొనుటకై సోమాజిగూడ నవాబ్ గాజి జంగ్ బహదూర్ నుండి కొనుటకై వాళ్ళ యింటు నిశ్చయించుకొనియున్నాడు కావున పైన పేర్కొన్న ఆస్తికి ఎవరికయిన ఏవిధమైన హక్కు అధికారం ఆక్షేపణ లుంటేయెడల ఎట్టి వారు ప్రకటన తేదీనుండి వారం రోజుల లోపు తమ వద్ద గల సాక్ష్యాధారమైన పత్రములతో దిగువ సంతకం చేసిన వారితో సంప్రదించవలెను. గడువులోపు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల అమ్మకం రిజిస్టరీ పూర్తి చేయబోయెడును. తదుపరి ఎట్టి ఆక్షేపణలు అంగీకరించబడవు.

ఎ. కె. అంతోని
అడ్వొకేట్
చిత్రకూట్ బిల్డింగ్స్, కాచిగూడ, స్టేషన్ రోడ్, హైదరాబాద్-27-ఆంధ్ర
ఫోన్ నెం: 46758.
తేది: 6-5-66

నేడే చూడండి నేడే చూడండి

ప్రతివారు పొగడుచున్న అత్యుత్తమ పౌరాణిక చిత్రం



మహాలక్ష్మి మూవీస్ వారి

భీమాంజనేయ యుద్ధం

తా॥ కాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, దండమూడి రాజగోపాలరావు, చలం, కె. ఈశ్వర్, ముక్కామల, విజయశ్రీ.

కమల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: మ॥ 12-00 3-15, 6-15, 9-30

మరియు శ్రీనివాస్—వరంగల్

---మ్యూజికల్ ఫిలిం రిలీజ్

Edited printed and published by K. Narothama Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశుసంవర్ధక శాఖ
అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్ కార్యాలయం,
సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ సెంటర్ వరంగల్

టెండర్ నోటీసు

దిగువ వివరించిన ప్రకారం, వరంగల్, సెంట్రలైజ్డ్ సెమన్, కలెక్షన్ సెంటర్‌లో 1966-67 సం. పూర్వార్థం అనగా (1-4-66 నుండి 30-9-66 వరకు) పశుగ్రాసం నిల్వచేయుటకు పశువులమేత పరిశోధనాశాఖ పిల్చి టెండర్లు కోరబడుచున్నవి.

	పోషకాహారం పేరు	కావలసిన అంచనా
1. పరిమాణం		
	జొన్న, చొప్ప, ఎండుమేత లేక పరిచొప్ప	27,600 క్వింటాళ్లు

2. అంచనా ఖరీదు: రు. 8800-00
3. కంట్రాక్టు కాలం: 1-4-66 నుండి 30-9-66 వరకు
4. టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు: రు. 5-10 (కావలసి చేయబడినట్టివి)
5. ధరావతు పైకం: రు. 250-00
6. టెండర్లు యిచ్చేగడువు: 15-5-66 సా॥ 3-0 గం. వరకు టెండర్లు స్వీకరించే ఆఖరు తేది, సమయం.
7. టెండర్లు తెరచే తేది, సమయం: 16-5-66 సా॥ 3-30

టెండర్ ఫారాలు మార్చకూడదు. ఎవరయిన వివరములు కోరెయెడల అసిస్టెంటు రిసర్చ్ ఆఫీసర్, సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ సెంటర్, వరంగల్ నుండి పొందవచ్చును. టెండర్ డాక్యుమెంటు యీ కార్యాలయంలో పని రోజులలో పొందవచ్చును.

తక్కువ టెండర్ అంగీకరించుట పశుసంవర్ధక శాఖాధికారి బద్దుడుకాడు మరియు ఏ కారణము చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కుకలిగి యున్నారు.

ప్రకటన

సేలం హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ఇండియన్, ఇన్‌స్టిట్యూట్‌లో హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లమాకు వెళ్ళేలోర్సులోరకు కొత్తతరంను 1-7-66 నుండి ప్రారంభించి ఆలిండియా హ్యాండ్ లూమ్‌లోర్డుచే నడుపబడును.

ఇది మూడు సంవత్సరాలకోర్సు. కోరబడిన కనీస విద్యాయోగ్యతలు పరీక్షకు సబ్జెక్టులుగా ఫిజిక్స్, కెమిస్ట్రీ లెక్కలు, ఇంగ్లీషులో సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, మెట్రిక్యులేషన్, హయ్యర్ స్కూల్ సర్టిఫికెట్ లేక సమానమైన పరీక్షప్యాసు. కోర్సు ప్రవేశానికి ఆంధ్రప్రదేశ్ నుండి 12 మంది అభ్యర్థుల ఎంపిక చేసుకోబడును. ఎంపికైన అభ్యర్థులకు ఇనిస్టిట్యూట్‌లో ఉన్న కాలంలో నెలకు రు. 60/- స్టయిపండ్ యివ్వబడును. కోర్సు వారసత్వపు నేతపనివారికి మరియు వారిపిల్లలకు ఇతర విషయములో ప్రాధాన్యం. నేత పనివారలు కాని ఇతరవర్గముల అభ్యర్థుల కూడా మెరిట్ ప్రకారం ఎంపిక చేయబడును.

ఉద్దేశ్యం గల అభ్యర్థులు తమ దరఖాస్తులను హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదుకు, 20-5-66 లోపు అందజేయవలెను.

నిర్ణీత దరఖాస్తు ఫారములు, హైదరాబాద్ హ్యాండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కోఆపరేటివ్ అసోసియేషన్ నారాయణగూడ. హైదరాబాద్ లేక ఆంధ్ర హ్యాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, విజయవాడ-3 నుండి 28 పైసలు పోస్టేజి స్టాంపుతో స్వంత అడ్రసు కవరు ఇతరవారి పొందవచ్చును.

నోటు:- ఎంపికైన అభ్యర్థులు "పిలవకయెడల కోర్సు పూర్తయిన తరువాత కనీసం 5 సం॥ములు ప్రభుత్వంలో పనిచేయుటకు అనుమతించునట్లు వ్రాసియివ్వవలెను మరియు శిక్షణ మానివేసినయెడల స్టయిపండ్ వాపసుయివ్వవలెను.

హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ ఆంధ్రప్రదేశ్ లైసెన్సింగ్ బోర్డు

చిరు } గ్రామ్స్: ఎలింగ్ బోర్డు
ఫోన్: 88028 అండ్ 84789 (ఎక్స్‌చెన్జ్)

ప్రకటన

సూపర్‌వైజర్స్ (ఎలక్ట్రికల్ యుటిలైజేషన్) సూపర్‌వైజర్స్ (మైన్స్ ఇన్‌స్టాలేషన్) ఎలక్ట్రిషన్స్, వైర్‌మన్లకు కాంపిటెన్సీ సర్టిఫికెట్లు యిచ్చుటకై తొమ్మిదవ పెషన్ పరీక్షలు 20-6-66 నుండి నిర్వహించుటకై ప్రతిపాదించబడి యున్నది.

సూపర్‌వైజర్స్ (యుటిలైజేషన్) మరియు ఎలక్ట్రిషన్స్ పరీక్షలు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో అనంతపూర్, హైదరాబాద్, కాకినాడ కేంద్రములలోను మరియు సూపర్‌వైజర్స్ (మైన్స్) పరీక్ష ఇంగ్లీషులోనే కొత్తగూడెం కేంద్రంలోను జరుపబడును వైర్‌మన్ పరీక్ష అనంతపూర్, హైదరాబాద్, కాకినాడ, విజయవాడ కేంద్రములలో జరుపబడును.

దరఖాస్తు ఫారములు, వివరములు సెక్రెటరీ లైసెన్సింగ్ బోర్డు పి. డబ్ల్యు. డి. 259 బైరఖాన్ జాడి, హైదరాబాద్-4 నుండి 28 సె. మీ × 10 సె. మీ. సైజుకు తక్కువ లేనట్టి స్వంత అడ్రసు కవరుపంపి పొందవచ్చును.

పూరించిన దరఖాస్తుల స్వీకరించుటకు ఆఖరు తేది. 20-5-66 తరువాత వచ్చే దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

(బి. వి. దీక్షిత్)
సెక్రెటరీ, లైసెన్సింగ్ బోర్డు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య, పరిశ్రమలశాఖ (ఉద్యోగపథకాలు)
ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్

1.5.66 ప్రకటనలో ప్రచురించిన టెండర్ ప్రకటనకు చేర్చబడింది

గోడుగుల భాగముల స్పెసిఫికేషన్ వివరంతూపు టెండర్ షెడ్యూల్, కోరబడిన వస్తువుల పరిమాణం, కొనుగోలు నిబంధనలు మొదలగునవి దరఖాస్తుపైన దిగువ సంతకంచేసిన వారిమండి పొందవచ్చును.

టెండర్ ఖరీదు రు. 2/- (రెండు రూపాయిలు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక దాని బ్రాంచీలు, ప్రభుత్వ ట్రెజరీలు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దిగువ అకౌంట్ పద్దుకింద చెల్లించవలెను.

"XXIX ఇండస్ట్రీ (ఎ) ఎంప్లాయిమెంటు పథకం టెండర్ షెడ్యూల్స్ ఖరీదు కింద ఇండస్ట్రీస్"

ఒరిజినల్ చలాన్ రసీదు టెండర్ డాక్యుమెంట్లతో పంపే దరఖాస్తుతో జతపరుచవలెను.

అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపథకం)